బీఆర్ఎస్‌నా యకులతో మాట్లాడుతున్నమా జీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

బీఆర్ఎస్ నాయకులకు బీరం పరామర్శ

కొల్లాపూర్, మార్చి 19 : అధికార పార్టీ నాయకులు అక్రమంగా బనాయించిన కేసులో జిల్లా కేంద్రంలోని జైలులో ఉన్న మండలంలోని మొలచింతపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకులను మంగళవారం మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా జైలులో ఉన్న సింగిల్‌విండో వైస్ చైర్మన్ హుజూర్‌శ్రీనివాసులు, కర్నెన్న, మంగళిబాలయ్య, మంగళి జ్ఞానిలతో మాట్లాడారు. అధికార పార్టీ నేతలు పెట్టిన అక్రమ కేసులపై అధైర్యపడొద్దని పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటదని ధైర్యం చెప్పారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామచందర్ యాదవ్, నాయకులు చౌడయ్య, గోవింద్, మల్లేశ్ తదితరులున్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి

- అచ్చంపేట ఆర్డీవో మాధవి

చారకొండ, మార్చి 19 : లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా మండలంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయాలని అచ్చంపేట ఆర్డీవో మాధవి సూచించారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు మర్రిపల్లి, సిరుసనగండ్ల తదితర గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గ పరిధిలో మండలంలో 14పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 18 ఏండ్లు నిండిన యువత తప్పనిసరిగా బీఎల్‌వో వద్ద ఓటుహక్కు నమోదు చేసుకోవాలన్నారు. అదేవిధంగా మండలంలో తనిఖీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, ఎన్నికల కోడ్ నిబంధనలు పాటించాలన్నారు. అనంతరం సీతారామచంద్రస్వామి ఆలయంలో దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆమె వెంట తాసీల్దార్ కేసీ ప్రమీల, ఆర్ఐనబీ, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు లిస్టును పరిశీలిస్తున్న ఆర్డీవో మాధవి

గుండాల జాతరకు తరలివస్తున్న భక్తులు

వెల్దండ, మార్చి 19 : దక్షిణ కాశీగాప్రసిద్ధి చెందిన మండలంలోని గుండాల అంబరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శివ పార్వతులకు నిత్యపూజ కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. జాతరకు జిల్లా నలుమూలల నుంచి భక్తులు వందలాదిగా కుటుంబసమేతంగా తరలివస్తున్నారు. గుండాలలో స్నానాలు ఆచరిస్తే కాశీలో స్నానం చేసిట్లుగా భక్తులు భావిస్తారు. దీంతో భక్తులు కోనేరులో స్నానాలు ఆచరించి తడిగుడ్డలతో ఆలయం చుట్టు ప్రదక్షణలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. శివ పార్వతులకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఆలయ సమీపంలోని వంటా వార్పు చేసుకొని సహపంక్తి భోజనాలు చేశారు . కార్యక్రమంలో ఈవో ప్రసాద్ అర్చకులు బాల స్వామిశర్మ, కృష్ణయ్యశర్మ, సురేష్, సంతోష్, నరహరి, శివకుమార్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శిబిరం

వైద్యశి బిరంలో సేవలందిస్తున్న విద్యార్థులు

బిజినేపల్లి, మార్చి 19: మండలంలోని గంగారంలో పాలెం వ్యవసాయ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం శిబిరం కొనసాగుతున్నది. మంగళవారం వైద్యశాఖ నిర్వహిస్తున్న శిబిరంలో విద్యార్థులు పాల్గొని సేవలందించారు. అనంతరంఅవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ అలోచన, తేజశ్విని, సత్యనారాయణ, సాధన, విద్యార్థులు పాల్గొన్నారు.

నాదస్వర కళాకారుడి మృతికి నివాళి

వెంకటస్వామిమృతదేహానికిని వాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొల్లాపూర్, మార్చి 19 : పట్టణానికి చెందిన నాదస్వర కళాకారుడు మంగళి వెంటస్వామి(60) అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆరోవార్డు బీఆర్ఎస్ ఇన్‌చార్జి కట్టాశ్రీనివాసులు మంగళవారం వెంకటస్వామి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి కళారంగానికి తీరనిలోటన్నారు. ఆయన వెంట స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

విద్యార్థిని మృతికి సంతాపం

విద్యార్థినిచి త్రపటంవద్ద నివాళులర్పిస్తున్నప్రిన్సిపాల్,అధ్యాపకులు,విదా ర్థులు

కొల్లాపూర్, మార్చి 19: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని చిన్నంబావి మండలం కొప్పునూరుకు చెందిన టీ.అనూష అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది. దీంతో కళాశాలలో ప్రిన్సిపాల్ ఈ.రామరాజుయాదవ్, అధ్యాపకులు, విద్యార్థులు ఆమె చిత్రపటానికి నివాళులర్పించి సంతాపం ప్రకటించారు. అనంతరం ప్రిన్సిపాల్, కళాశాల సిబ్బంది కొప్పునూరు గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.14వేలు ఆర్థిక సాయం అందజేశారు.

నారదగిరి క్షేత్రం.. ఉత్సవ శోభితం

- 24 నుంచి వట్టెంలో బ్రహ్మోత్సవాలు
- 25న కల్యాణోత్సవం

బిజినేపల్లి, మార్చి 19 : మండలంలోని వట్టెం గ్రామంలోని నారదగిరి లక్ష్మీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 24 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు రత్నయ్య, సీతారామయ్య మంగళ వారం ప్రకటనలో తెలిపారు. ఉత్సవాల సందర్భంగా భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా 24న ఎదుర్కోళ్లు, గరుఢవాహన, పల్లకీసేవలు, 25న కల్యాణోత్సవం, శేషవాహనసేవ, రథోత్సవం, 26న శకటోత్సవం, ఎద్దుల బండ్ల ఊరేగింపు, ఉద్దాలు, తెప్పోత్సవం, 27న చక్రతీర్థం, రంగులు జల్లుకోవడం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 28 నుంచి పూజా కార్యక్రమాలు, ఏప్రిల్ 1న ప్రాణాయ ఫలహోమోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయం

ప్రశాంత్ ఆత్మహత్య బాధాకరం

దవాఖానలో ప్రశాంత్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

- మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్, మార్చి 19: తెలకపల్లి మండలం గట్టునెల్లికుదురు గ్రామానికి చెందిన పిట్ల ప్రశాంత్ ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. మంగళవారం నాగర్‌కర్నూల్ జనరల్ దవాఖానలో ప్రశాంత్ మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు హన్మంతురావు, నరేందర్‌రెడ్డి ఉన్నారు.

బాధితుడికి ఎమ్మెల్యే పరామర్శ

చారకొండ, మార్చి 19 : మండలంలోని సారంబండతండాకు చెందిన ఇస్లావత్ సంద్రనాయక్ రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ మంగళవారం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతున్న బాధితుడిని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి వైద్యులకు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ భీముడునాయక్, నాయకులు దేవ్‌సింగ్, జైపాల్ తదితరులున్నారు.

బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్నఎమ్మెల్యే

మల్లుస్వరాజ్యం జీవితం యువతకు ఆదర్శం

- సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు

నాగర్‌కర్నూల్‌టౌన్, మార్చి 19 : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మల్లు స్వరాజ్యం వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూస్వామ్య కుటుంబంలో పుట్టిన ఆమె పేద ప్రజాసంక్షేమానికి నిరంతరం శ్రమించిందన్నారు. ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించి పరిష్కరించడమే ఆమెకు ఘనమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గసభ్యుడు ఆర్.శ్రీనివాసులు, నాయకులు అశోక్, కాశన్న, మధు, సత్యనారాయణ, నర్సింహ, సత్యం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యం చిత్ర పటానికిని వాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

అచ్చంపేటలో..

అచ్చంపేటరూరల్, మార్చి 19: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ఆశయాలను కొనసాగిస్తామని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఎల్లికంటి నిర్మల అన్నారు. మంగళవారం సీఐటీయూ కార్యాలయంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శంకర్‌నాయక్, రజిత, శివలీల పాల్గొన్నారు.

ఘనంగా సంఘ సంక్షేమ దినోత్సవం

సమావేశంలో మాట్లాడుతున్నప్రిన్సిపాల్ మార్క్‌పోలోనియస్

కొల్లాపూర్, మార్చి 19: పట్టణంలోని పీజీ కళాశాలలో ప్రిన్సిపాల్ మార్క్‌పోలోనియస్ ఆధ్వర్యంలో మంగళవారం సంఘ సంక్షేమ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ సంక్షేమానికి కృషిచేసిన మహనీయులే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ సంఘసేవ చేయాలని పిలుపునిచ్చారు. సంఘ సంక్షేమశాస్త్ర విభాగ అధిపతి వెంకటేశం మాట్లాడుతూ పీడిత ప్రజల సంక్షేమమే ప్రభుత్వాల ప్రధాన ధ్యేయం కావాలన్నారు. అనంతరం విద్యార్థుల చేత సంక్షేమానికి కృషిచేస్తమని ప్రతిజ్ఞచేయించారు. కార్యక్రమంలో అధ్యాపకులు దేవరాజు, సాయిలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ అధికారుల దాడులు

పెద్దకొత్తపల్లి, మార్చి 19: మండలంలోని యాపట్ల, మారెడుమాన్‌దిన్నె తండాల్లో మంగళవారం ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 600 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సీఐ బాలకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సారా తయారు చేసినా, విక్రయించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దాడుల్లో అధికారులు పాల్గొన్నారు.

మారెడుమాన్‌దిన్నె తండాలో దాడులు నిర్వహిస్తున్న ఎక్సైజ్ అధికారులు

రెండోరోజు 'పది' పరీక్షలు ప్రశాంతం

కల్వకుర్తి రూరల్, మార్చి 19 : కల్వకుర్తి పట్టణం, మండలంలో మంగళవారం పదోతరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. రెండోరో పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జెడ్పీబాలికల, బాలుర ఉన్నత పాఠశాల జేపీనగర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, మహాత్మాజ్యోతిబాపూలే బీసీబాలికల వికాస్, శ్రీ చైతన్య పాఠశాలలో నిర్మల పాఠశాలలతో పాటు మండలంలోని మార్చాల గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎనిమిది పరీక్షా కేంద్రాల్లో మొత్తం 1,741 మంది విద్యార్థులను పరీక్షలకై కేటాయించారు. మెదటి పరీక్షకు 1,741 మంది విద్యార్థులకు 8 గైర్హాజరుకాగా 1,733 విద్యార్థులు హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను విద్యార్థులు నిర్ణీత సమయానికి ముందే చేరుకున్నారు. పరీక్షా కేంద్రాలను కల్వకుర్తి ఎంఈవో బాసూనాయక్ పర్యవేక్షించారు.

పది పరీక్షా కేంద్రాల తనిఖీ

తిమ్మాజిపేట, మార్చి 19 : మండల కేంద్రంలోని పదోతరగతి పరీక్షా కేంద్రాలను మంగళవారం ఆర్జేడీ వెంకటనర్సమ్మ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పరీక్షా కేంద్రాల్లో మంచినీటి వసతి, వైద్య సదుపాయాలను పరిశీలించారు. రెండోరోజు హిందీ పరీక్షకు తెలుగు మీడియం ఉన్నత పాఠశాలలో మొత్తం 200 మంది విద్యార్థులు హాజరుకాగా ఉర్దుమీడియం కేంద్రంలో 125 మందికి గాను ఒకరు గైర్హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

202 మంది విద్యార్థులు హాజరు

చారకొండ, మార్చి 19 : మండల కేంద్రంలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో పది పరీక్ష కేంద్రంలో వివిధ పాఠశాలలకు చెందిన 202 మంది విద్యార్థులకు అందరూ పరీక్షలకు హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ జహంగీర్ మంగళవారం తెలిపారు. రెండో రోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని చెప్పారు. పరీక్ష కేంద్రం వద్ద ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

240 మంది విద్యార్థులు హాజరు

వంగూరు, మార్చి 19 : మండల కేంద్రంలోని రెండు పరీక్షా కేంద్రాల్లో మంగళవారం నిర్వహించిన పదోతరగతి పరీక్షల కోసం వందశాతం విద్యార్థులు హాజరైనట్లు ఎంఈవో శంకర్‌నాయక్ తెలిపారు.మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 240మంది విద్యార్థులకు 240 మంది హాజరయ్యారు. రెండోరోజైన హిందీ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఎంఈవో పేర్కొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

కల్వకుర్తి రూరల్, మార్చి 19 : కల్వకుర్తి పట్టణంలోని ధ్యాపగోపాల్‌రెడ్డి సమావేశ మందిరంలో ఎంపీపీ సామ మనోహర అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహిస్తునట్లు ఎంపీడీవో వెంకట్రాములు మంగళవారం తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్న సర్వసభ్య సమావేశానికి ఆయా గ్రామాల సర్పంచులు, ఆయాశాఖల అధికారులు హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

భగత్‌సింగ్ వర్ధంతి సభలను విజయవంతం చేయాలి

కల్వకుర్తి రూరల్, మార్చి 19 : మార్చి15 నుంచి 30 వరకు పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నిర్వహించనున్న భగత్‌సింగ్ వర్ధంతి సభలను విజయవంతం చేయాలని సంఘం నాయకులు కోరారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ గ్రామ కమిటీ ఎన్నిక

కోడేరు, మార్చి 19 : మండలంలోని జనుంపల్లిలో మంగళవారం సీపీఎం నాయకుడు నర్సింహ ఆధ్వర్యంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీను, కార్యదర్శిగా మహేందర్, సహాయ కార్యదర్శులుగా ధర్మేందర్, మంత్రాలయ్య, ఉపాధ్యక్షులుగా నితిన్, శివాజీ, కోశాధికారిగా అశోక్, సభ్యులుగా రవివర్మ, నవీన్, సాంబ తదితరులను ఎన్నుకున్నారు.

రేపు తైబజార్ వేలం

పెద్దకొత్తపల్లి, మార్చి 19: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం తైబజార్, పశువుల సంత వేలంపాట నిర్వహిస్తున్నట్లు గ్రామ కార్యదర్శి నాగశేషి మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగలవారు బుధవారం లోగా రూ.20 వేలు డిపాజిట్ చేసి వేలం పాటలో పాల్గొనాలని పేర్కొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

పెంట్లవెల్లి, మార్చి19: మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించనున్నట్లు ఎంపీపీ ఉమామహేశ్వరీ రాజేశ్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలోని సమావేశం హాల్‌లో ఉదయం 11గంటలకు నిర్వహించనున్న సమావేశానికి అధికారులు తమ శాఖ ప్రగతి నివేదికలు సిద్ధం చేసుకొని సకాలంలో హాజరు కావాలని పేర్కొన్నారు.

ఇండ్ల స్థలాల కోసం మంత్రికి జర్నలిస్టుల వినతి

కొల్లాపూర్, మార్చి 19: ఇండ్ల స్థలాలు ఇవ్వాలంటూ మంగళవారం ఎక్సైజ్, పర్యాటకశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావుకు జర్నలిస్టులు వినతిపత్రం అందజేశారు.ఈ సం దర్భంగా మంత్రి మాట్లాడుతూ తమ ప్ర భుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు రాజేందర్‌గౌ డ్, వినోద్, రాయుడు, పుల్లయ్య, ఎజాజ్, వెంకటస్వామి, చాంద్‌పాషా, శేఖర్ పాల్గొన్నారు.

గిరిజనులు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలి

అచ్చంపేటరూరల్, మార్చి19: సంత్ సేవాలాల్ లంబాడీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుపై నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర యూత్ అధ్యక్షుడు, బీఆర్ఎస్ యూత్ నియోజకవర్గ అధ్యక్షుడు కొర్ర వంశీనాయక్ మంగళవారం ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కార్పొరేషన్ ఏర్పాటుతో ప్రభుత్వం బాధ్యత తీరిపోదని లంబాడీలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు చేయూతనందించాలని పేర్కొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

తాడూరు, మార్చి 19 : మండలంలోని ఐతోల్ గ్రామంలో మంగళవారం పశువైద్య శాఖ ఆధ్వర్యంలో మొత్తం 620 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేసినట్లు జేఈవో రమేశ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పశువులకు గాలికుంటువ్యాధి ప్రబలుతున్నదని ముందస్తు జాగ్రత్తగా వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. రైతులు పశువులకు విధిగా టీకాలు వేయించాలన్నారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రమేశ్, జ్ఞానయ్య, మల్లేశ్, మధు, ఈదమ్మ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోకు ఘన సన్మానం

ఊర్కొండ, మార్చి 19 : మండలంలో 8ఏండ్లపాటు సుధీర్ఘంగా ఎంపీడీవోగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తుండడంతో ప్రభాకర్‌కు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాయలంలో ఎంపీపీ రాధాజంగయ్య ఎంపీడీవోను సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో కొత్తగా ఏర్పడిన మండలంలో 8 ఏండ్లుగా విధులు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో ప్రభాకర్‌నుస న్మానిస్తున్న ఎంపీపీ రాధాజంగయ్య

ప్రెస్‌క్లబ్ స్థలం స్వాధీనానికి ఆర్టీసీ అధికారుల యత్నం

నాగర్‌కర్నూల్‌టౌన్, మార్చి 19 : జిల్లా కేంద్రంలోని నల్లవెల్లి రోడ్డులోని ప్రెస్ క్లబ్ స్థలాన్ని స్వాధీనం చేసుకోడానికి ఆర్టీసీ అధికారులు మంగళవారం యత్నించగా జర్నలిస్టులు అడ్డుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ గతంలో గ్రామ పంచాయతీ తీర్మానం మేరకు బస్టాండ్ ఆవరణలోని స్థలాన్ని ప్రెస్‌క్లబ్ కోసం కేటాయించారన్నారు. ఈ స్థలంలో నిర్మాణంలో ఉన్న దుకాణాల వద్దకు ఆర్టీసీ డీఎం, సిబ్బంది చేరుకొని దౌర్జన్యంగా ఆక్రమించుకునేందుకు రాగా అడ్డుకోవడంతో ఆర్టీసీ ఉద్యోగులు తమపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. ప్రెస్‌క్లబ్‌కు స్థలానికి రక్షణ కల్పించాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

వందశాతం పన్నులను సేకరించాలి

వసతులపైఅం గన్‌వాడీసిబ్బందితో ఆరా తీస్తున్నఎం పీడీవో

కల్వకుర్తి రూరల్, మార్చి 19 : గ్రామాల్లో వందకు వందశాతం ఆస్తి పన్ను సేకరించాలని ఎంపీడీవో వెంకట్రాములు పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మంగళవారం మండలంలోని రఘుపతిపేటను ఆయన సందర్శించి ఈజీఎస్ కూలీలతో మాట్లాడారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో వసతులు పరిశీలించి మెరుగైన సేవలను అందించాలని సూచించారు. ఈ సందర్భంగా పంచాయతీ రికార్డులను తనిఖీచేసి పారిశుధ్య పనులు నిత్యం నిర్వహించాలని, తాగునీటి సమస్య తలెత్తకుండా తగిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వంశీ తదితరులున్నారు.